క్లుప్తంగా

నేడు స్పందన

లింగసముద్రం: స్థానిక రెవెన్యూ కార్యాలయం లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి స్పందన నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సుధాకర్‌రావు తెలిపారు. కార్యక్రమానికి సబ్ కలెక్టర్ శోభిక హాజరవుతారన్నారు. మండలం లో భూసమస్యలు ఉన్న రైతులు ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వైభవంగా సరస్వతి హోమం

కందుకూరు అర్బన్: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆదివారం సరస్వతి హోమం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు కోదండ రామాచార్యుల ఆధ్వర్యంలో సరస్వతి హోమం సాగింది. ఈ సందర్భంగా దేవకి హరినా. థ్‌బాబు విద్యార్థులతో పూజలు చేయించారు.

నేడు పెద్ద కండ్లగుంటలో గడప గడపకు మన ప్రభుత్వం

కొండపి(సింగరాయకొండ): కొండపి మండ లంలోని పెద్ద కండ్లగుంటలో సోమవారం సాయంత్రం 4 గంటలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆశ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. కార్య క్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత


బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ

వెలిగండ్ల: స్థానిక తెలుగు బాప్టిస్టు చర్చిలో సీబీసీ విద్యార్థులకు ఆదివారం ఎంపీడీఓ టి.సు కుమార్ బహుమతులు అందజేశారు. ఈ సం దర్భంగా ఎంపీడీఓ టి. సుకుమార్ మాట్లాడు తూ చిల్డ్రన్స్ బైబిల్ క్లబ్ కార్యక్రమం పదిరోజుల పాటు నిర్వహించిన సండే స్కూల్ టీచర్, ట్రై నింగ్ తీసుకున్న టీచర్లు టి.విలీనరేఖ, మన్నం అరుణ, నంబూరి దయానా, నంబూరి శోభా రాణిలను అభినందించారు. సీబీసీ కార్యక్రమా నికి హాజరైన 50 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ లతో పాటు బహుమతులు అందజేశారు.

మైనర్లకు బైక్‌లిస్తే చర్యలు


మైనర్లకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై


పీసీపల్లి: మైనర్లకు ద్విచక్ర వాహనాలిస్తే తల్లి దండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ద్విచక్రవా హనాలు నడుపుతున్న మైనర్లకు ఎస్సై నాగేశ్వ రరావు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులను పిలిపించి 18 ఏళ్లు నిండ కుండా పిల్లలకు బైక్‌లివ్వడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. పిల్లలే కదా అని చూసి చూడకుండా బైక్‌లివ్వడం వల్ల వారు అపరిమి తమైన వేగంతో ప్రయాణిస్తున్నారని, దీని వల్ల ప్రమాదాలతో పాటు ఒక్కోసారి ప్రాణాలు కోల్పోతారన్న విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు.

నలుగురు జూదరుల అరెస్టు

కందుకూరు: పట్టణ శివారు ప్రాంతంలోని శ్రీన గర్‌కాలనీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసు కున్నట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. శ్రీనగర్ ప్రాంతంలో పేకాట శిబిరం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేశామ న్నారు. దాడిలో నలుగురు వ్యక్తులతో పాటు రూ.5500 నగదును, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను కోర్టు హాజరుపరుస్తామని చెప్పారు.

తగ్గిన నిమ్మ ధర

● ఆటో బాడుగలు కూడా రావడం లేదంటున్న రైతులు


నిమ్మ తోటలో కోసిన నిమ్మ కాయలు

హనుమంతునిపాడు: నిమ్మ కాయకు ధర భారీగా తగ్గింది. గత నెలలో నిమ్మ కాయ కిలో కాయ నాణ్యత, సైజ్‌ను బట్టి రూ.60 నుంచి రూ.70 వరకు పలికింది. ప్రస్తుతం శని ఆదివారాలో నిమ్మ కాయకు కిలో కాయ నాణ్యత సైజ్‌ను బట్టి కిలో రూ.20 నుంచి రూ.25 మించి , వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పచ్చి కాయ సైజ్ చిన్న విగా ఉన్న పిందెలు కూడా కోత కోసి మార్కెట్‌కు తరలిస్తున్నారు. వ్యాపారులు కాయ నాణ్యత లేదని ,సైజ్ చిన్నవని కిలో నిమ్మకు ధర రూ.20 మించి పలకడం లేదం టున్నారు. కోత కూలీలు, ఆటో బాడుగలు కూడా రావడం లేదన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు వలంటీర్లు

● వరికూటి అశోక్‌బాబు


వలంటీర్లకు వందనం కార్యక్రమంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

కొండపి(సింగరాయకొండ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా ఉంటూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తు న్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చా ర్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. కొండపి మం డలం వెన్నూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వెన్నూరు, కె.ఉప్పలపాడు గ్రామ సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు పురస్కా రాలు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భం గా వరికూటి మాట్లాడుతూ.. పింఛన్ల పంపిణీ, పథకాలకు అర్హుల ఎంపిక, ధ్రువీకరణ పత్రాల మం జూరు తదితర పనుల్లో ప్రజలకు సాయం చేస్తూ వలంటీర్లు మన్ననలు పొందుతున్నారని పేర్కొ న్నారు. గతంలో పింఛను ఎప్పుడిస్తారో తెలియక వృద్ధులు అవస్థలు పడేవారని, నేడు వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛను సొమ్ము అందజేస్తుండటంతో వారంతా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న వలంటీర్లను టీడీపీ అధికారంలోకి వస్తే తొలగిస్తామని చంద్రబా బునాయుడు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శిం చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవా వారధులు వలంటీర్లు

కందుకూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వలంటీర్లు సేవా వారధులుగా పని చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. ఆదివారం నాల్గవ సచివాలయం పరిధిలో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర వంటి అవార్డులు పొందిన వలం టీర్లను ప్రత్యేకంగా అభినందించారు. పట్టణంలో ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలు అద్భుతమ న్నారు. ప్రతి నెలా ఒకటవ తేదీనే లబ్ధిదారుల తలుపు తట్టి మరీ పింఛన్ పంపిణీ చేస్తున్నారని, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు చేరువగా ఉండి ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇటువంటి సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిలను ప్రత్యేక అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. సచివాలయ అడ్మిన్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు పురస్కారాలు

లింగసముద్రం: మండలంలోని ముత్యాలపాడు సచివాలయంలో ఆదివారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకరరావు పాల్గొని సచివాలయ పరిధిలోని 17 మంది వలంటీర్లకు సేవామిత్ర అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వలంటీర్లు ప్రజలతో సేవాభావంతో మెలిగి మంచిపేరు తెచ్చు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కన్నె వెం కమ్మ, సర్పంచ్‌లు, పోట్లూరి చెంచులక్ష్మి, కూరపాటి మాధవి, సచివాలయ సిబ్బంది, మాజీ సర్పంచ్ కన్నె రాజారావు, నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎం .వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


కందుకూరులో వలంటీర్లను సన్మానిస్తున్న అధికారులు


లింగసముద్రంలో వలంటీర్లను సత్కరిస్తున్న తహసీల్దార్

వైజయంతికి జగనన్న ఆణిముత్యం అవార్డు


పొన్నలూరులో వైజయంతిని అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

పొన్నలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని పాలడుగు వైజయంతి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జగనన్న ఆణిముత్యం అవా ర్డుకు ఎంపికైంది. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో వైజయంతి 572 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిం ది. ఈ నెల 25న కొండపిలో నిర్వహించనున్న కార్యక్రమంలో అవార్డుతోపాటు ప్రశంస పత్రం, రూ.10 వేల నగదు అందజేయనున్నారు. అవార్డుకు ఎంపికైన వైజయంతిని జెడ్పీటీసీ బెజవాడ వెం కటేశ్వర్లు, ఎంఈఓ రవి చంద్రబాబు, హెచ్ఎం బి.వెంకట్రావు, ఉపాధ్యాయులు, గ్రామ స్తులు అభినందించారు.


షేక్ నాగూర్‌బీ

జగనన్న ఆణిముత్యాలు అవార్డుకు ఎంపిక

పామూరు: జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి అవార్డుకు పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని షేక్.నాగూర్‌బీ ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి వెంకట రమణయ్య తెలిపారు. కళా శాలకు చెందిన నాగూర్‌బీ ద్వితీయ సంవత్సరం హెచ్ఈసీ గ్రూపులో 929/1000 మార్కులతో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచింది. ఈ మేరకు విద్యార్థినికి ఈనెల 27వ తేదీన అవార్డుతో పాటు రు.50 వేలు బహుమతిగా అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ రమణయ్య తెలిపారు.

భైరవకోనలో జేసీ ప్రత్యేక పూజలు

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలో ప్రముఖ పుణ్యక్షే త్రమైన భైరవకోనను జేసీ శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జేసీని ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యం లో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవా రికి, స్వామికి ప్రత్యేక పూజలు చేయించి వారిని శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా భైరవ కోన గొప్పతనాన్ని ఈఓ కలెక్టర్‌కు, కుటుంబసభ్యు లకు వివరించారు. కార్యక్రమంలో దుగ్గిరెడ్డి జయ రెడ్డి, సిద్ధు వెంకటరెడ్డి, బసిరెడ్డి జయరామిరెడ్డి, బసిరెడ్డి తిరుమలరెడ్డి, ఎం అటేలయ్య, బసిరెడ్డి వెం కటసుబ్బారెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.


జేసీ కుటుంబసభ్యులకు స్వాగతం పలుకుతున్న ఈఓ, సిబ్బంది

మిట్టపాలెంకు పోటెత్తిన భక్తులు

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానా నికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామికి మహానివేదన పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. హైదరాబాద్, గుంటూరు, విజ యవాడ నుంచి భారీగా తరలివచ్చి స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి పల్లకి ఉత్సవంలో భక్తులు భారీగా పాల్గొ న్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ఈఓ నర్రా నారాయణరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు.


నారాయణ స్వామి పల్లకి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

భైరవకోనలో అభివృద్ధి పనులు ప్రారంభం

సీఎస్‌పురం(పీసీపల్లి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైర వకోనలో వాటర్ ఫాల్స్ వద్ద అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. మండలంలోని జంగం వారిపల్లి గ్రామానికి చెందిన దాత చోడా రవిచం ద్రారెడ్డి సహకారంతో దాదాపు రూ.7 లక్షల ఖర్చుతో వాటర్ ఫాల్స్ వద్ద అభివృద్ధి పనులు చేపడుతు న్నట్లు భైరవకోన ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, సిద్ధు వెంకటరెడ్డి తెలిపారు. భైరవకోనకు వచ్చిన భక్తులు వాటర్ ఫాల్స్ వద్దకు వెళ్లేందుకు ఉన్న ఇబ్బందులను తొలగించే నిమిత్తం దాతల సహకారంతో ఈ అభివృద్ధిపనులను చేపడు తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాత చోడా రవిచంద్రారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణ రెడ్డి, సిద్ధు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతా ప్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువన గిరి వెంకటయ్య, నాయకులు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతి రెడ్డి, సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వాడా లక్ష్మిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అటేలయ్య, ఏరువారిపల్లి మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.


దాత రవిచంద్రారెడ్డిని సన్మానిస్తున్న సిద్ధు వెంకటరెడ్డి, నాయకులు

నేటి నుంచి వలంటీర్లకు వందనం

ఉలవపాడు: మండలంలో సోమవారం నుంచి వలంటీర్లకు వందనం కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. 22వ తేదీ ఉదయం 9 గంటలకు కరేడు-1, 12 గంటలకు కరేడు- 2, మధ్యాహ్నం 2 గంటలకు కరేడు- 3, 23న ఉదయం 9 గంటలకు ఉలవపాడు-1, మధ్యాహ్నం 12 గంటలకు ఉలవపాడు- 2, మధ్యాహ్నం 2 గంటలకు ఉలవపాడు- 3, 24 న ఉదయం 9 గంటలకు రామాయపట్నం, 12 గంట లకు పెదపట్టపుపాలెం, 3 గంటలకు చాకిచర్ల, 25వ తేదీ ఉదయం 9 గంటలకు వీరేపల్లి, 12 గంటలకు చాగల్లు, 26 న ఉదయం 9 గంటలకు ఆత్మకూరు, 12 గంటలకు మన్నేటికోట, 27న ఉదయం 9 గం టలకు భీమవరం 1, 12 గంటలకు భీమవరం- 2, మధ్యాహ్నం 2 గంటలకు బద్దిపూడిలో జరుగు తాయని తెలిపారు. అధికారులు, వలంటీర్లు పాల్గొ నాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీ చెన్నకేశవస్వామికి పొంగళ్లు


చెన్నకేశవ స్వామికి పొంగళ్లు తీసుకొళ్లుతున్న భక్తులు

హనుమంతునిపాడు: మండల కేంద్రంలో ఆది వారం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామికి పొంగళ్లు పొంగిం చి పూజలు నిర్వహించారు. గ్రామంలో మొక్కుబడు లున్న భక్తులు పొంగళ్లను పొంగించి స్వామికి పూజా సామగ్రిని వైభవంగా మేళతాళాల సందడితో గ్రామోత్సవం నిర్వహించారు. పొంగళ్లు స్వామికి సమర్పించారు. పోతురాజు అరుగు వద్ద ప్రదక్షిణలు చేసి చెన్నకేశవస్వామికి భక్తులు కత్తి సాములు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే బుద్ధి చెబుతాం


నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కనిగిరి రూరల్: ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌పై కొందరు నాయకులు, పత్రికలు అసత్య ప్రచారాలు చేయడం తగదని వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి, సర్పంచ్ నాగేంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్‌లు హెచ్చరించారు. స్థానిక గార్లపేట రోడ్డులో ఆదివారం రాత్రి నిరసన తెలి పారు. అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేకు సంబంధం లేని విషయం లో కేవలం రాజకీయ స్వార్థంతో బురదజల్లేందుకు ప్రయత్నించడం తగదన్నారు. స్థానిక గార్లపేట బస్టాండ్‌లోని బస్టాఫ్ వద్ద సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఏర్పాటు వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కల్గుతుందన్నారు. అందువల్ల తామే అక్కడ విగ్రహ ఏర్పాటును అడ్డుకున్నామన్నారు. ఇందులో ఎవరి ప్రమేయం, హస్తం లేదన్నారు. అయితే దాన్ని ఎమ్మెల్యేకు ఆపాదిస్తు ఒక పత్రికలో రాయడంపై తీవ్రంగా ఖండించారు. సర్పంచ్ నాగేంద్రారెడ్డి మాట్లాడుతూ సుమారు 40 ఏళ్లు నుంచి 25 గ్రామాల ప్రజలు గార్లపేట రోడ్డులోని బస్ షెల్టర్ వద్ద నుంచే వెళ్తుంటారని చెప్పారు. అయితే అక్కడ విగ్రహం ఏర్పాటు వల్ల ఇబ్బంది కలుగుతుందని తామే వినతిపత్రాలు ఇచ్చి పనులు ఆపామన్నారు. మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కల్గుతుందని వివిధ గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేయడం వల్లే విగ్రహ నిర్మాణ పనులు ఆపామన్నారు. కృష్ణ విగ్రహ ఏర్పాటుకు, అభిమానులకు తాము, తమ పార్టీ నాయకులు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి మాట్లాడుతూ కొన్ని పత్రికలు కావాలనే ఎమ్మెల్యేను అభాసు పాలు చేసేందుకు కథనాలు రాయడం సిగ్గు చేటన్నారు. ఎంపీటీసీ మూలే ఏడు కొండలు, వివిధ గ్రామాల ప్రజలు, స్థానిక నాయ కులు పాల్గొన్నారు.

భగవద్గీత పఠనంతో ఎన్నో మార్పులు


భగవద్గీత పఠనంలో పాల్గొన్న విద్యార్థులు

కందుకూరు: భగవద్గీత పఠనంతో మనిషి జీవన గమనంలో అనేక మార్పులు చోటుకుంటాయని, సన్మార్గం వైపు మానవులు నడుస్తారని ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువారు వేముల తిరుమలప్రభు అన్నారు. వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా ఆది వారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు పెద్దబజా ర్‌లో ఉన్న శ్రీకృష్ణాలయంలో విద్యార్థులకు భగవ ద్గీత పఠనం శిక్షణ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత నేర్చుకో రాత మార్చుకో అనే విధంగా ఎవరైతే భగ వద్గీత నేర్చుకుంటారో ప్రతి రోజు వింటారో వారి జీవన విధానం మంచివైపు పయనిస్తుందన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే భగవద్గీత నేర్చు కోవడం వల్ల మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలుస్తాయన్నారు.

8 నుంచి మహా రుద్రపీఠ ప్రతిష్టా మహోత్సవాలు

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మహారుద్రపీఠం ప్రతిష్ట మహోత్సవాలు జూన్ 8 నుంచి 12 వరకు నిర్వహిం చనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు పలుకూరి సుబ్బారావు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర దేవ దాయ శాఖ సలహాదారు, కమిషనర్‌లు జ్వాల పురం శ్రీకాంత్, శ్రీరామసత్యనారాయణచే ఆహ్వాన పత్రికను ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ లోకక ల్యాణార్థం 1111 శివలింగాలు ప్రతిష్ఠించడం ఆనం దంగా ఉందన్నారు.


కార్యక్రమ ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న దేవదాయ శాఖ సలహాదారు

గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి

ఉలవపాడు: ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉప యోగించుకోవాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, సామాజిక ఆరోగ్య కేంద్రం పిల్లల వైద్య నిపుణులు సతీష్‌బాబు అన్నారు. ఉలవపా డులోని శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉలవపాడు గ్రం థాలయానికి ఎక్కువ మంది విద్యార్థులు వస్తు న్నారని, ఇలా రావడం వల్ల చదువుతో పాటు విద్యా ర్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి బయటకు వస్తుం దన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. వారం రోజులుగా గ్రంథా లయంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు 150 బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ గ్రంథాలయానికి చెస్, క్యారమ్స్, ఆట వస్తువులు అందజేశారు. ముందుగా కార్యదర్శి ఆదిలక్ష్మి గ్రంథాలయ రికార్డులు పరిశీలించి సంతృ ప్తి వ్యక్తం చేశారు. గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వర రావు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న కార్యదర్శి ఆదిలక్ష్మి, వైద్యులు సతీష్‌బాబు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


పామూరులో మొక్కలు నాటుతున్న తహసీల్దార్ జ్వాలా నరసింహం



వలేటివారిపాలెం: అవగాహన సదస్సులో పాల్గొన్న అటవీశాఖ సిబ్బంది

పామూరు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ జ్వాలా నరసింహం అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆది వారం పామూరుకు చెందిన స్వయంకృషి సేవాసం స్థ అధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని తహసీల్దార్ మొక్కలు నాటి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు కనీసం ఏడాదికి ఒక మొక్కైనా నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదే విధంగా పర్యావరణ సమతుల్యతను దెబ్బతీసే ప్లాస్టిక్ వాడకాన్ని క్రమంగా తగ్గించేలా బాధ్యత వహించాలన్నారు. నీలం వెంకటేశ్వర్లు, గద్దే శేషు, వీఆర్వో మహేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో వనసంరక్షణ సమితి ఆధ్వర్యంలో పర్యా వరణ జీవనశైలిపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్ర అధికారి వై మోహన్‌రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవాళి మనుగడను కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నెలకొ ల్పాలని సూచించారు. అయ్యవారిపల్లి సర్పంచ్ డేగ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ శ్రీనివాసనాయుడు, అటవీ శాఖ సిబ్బంది నాగయ్య, సురేష్, హనుమంతురావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

స్థల వివాదంలో కేసు నమోదు


మాట్లాడుతున్న ఎస్సై రామక్రిష్ణ

దర్శి టౌన్: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సబ్ స్టేషన్ ఆధీనంలో ఉన్న స్థలంలో పలువురు స్థలం తమదే అంటూ పొక్లెయిన్ సహాయంతో ఆదివారం అక్కడ శుభ్రం చేయడం వివాదాస్ప దమైంది. విద్యుత్ ఉద్యో గులు, అక్కడికి వచ్చిన వారు తమదే స్థలం అంటూ వాగ్వాదానికి దిగారు. విద్యుత్ ఏఈ ప్రసాద్ రెవెన్యూ, ఎస్సై రామక్రిష్ణకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సంఘటన స్థలాన్ని పరి శీలించారు. స్థలంలోకి ప్రవేశించటంతో పాటు విద్యుత్ లైన్‌మెన్ విధులకు ఆటం కపరిచారన్న ఫిర్యాదు మేరకు పోలేపల్లి సత్యనారాయణ, వెంకట రెడ్డి మరో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వడదెబ్బకు వృద్ధుడు మృతి


చిన కోటేశ్వరరావు

టంగుటూరు: స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు దుగ్గిరాల చిన కోటేశ్వరరావు(75) ఆది వారం వడదెబ్బతో అస్వస్థతకు గురై మృతి చెందారు. ఈ విషయాన్ని తహసీల్దార్ సంజీవరావు ధ్రువీకరించారు. కాగా ఆయన కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ కొండపి నియో జకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సోమవారం పరామర్శించనున్నారు.